జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

Regd. No. H. NL. 15

సంపుటి: 58 సంచిక: 22

స్థాపితం: 1930

29-5-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి

పార్టీలో, ప్రభుత్వంలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చెప్పిందే వేదం!



మా హైదరాబాదు ప్రతినిధి

ప్రతి విషయంలోను ఎన్.టి. రామారావు కుటుంబ సభ్యుల మాట చెల్లుబడి కావడం తెలుగుదేశంపార్టీలో అసంతృప్తి తీవ్రతరం కావడానికి దారితీస్తున్నది. పరిపాలనా విషయాలలో ఆఖరుకు చట్టాల రూపకల్పనలో కూడా రామారావు కుటుంబ సభ్యుల జోక్యం వున్నట్టు ఇటీవల బయటకు పొక్కుతున్నది. ప్రైవేట్ విద్యాసంస్థలపై అదుపుబిల్లు తొలి స్వరూపం మారిపోవడానికి, విద్యామంత్రిగా గాలి ముద్దుకృష్ణమనాయుడు తప్పుకున్న తర్వాత 24గంటలు పట్టలేదు. శ్రీ ముద్దుకృష్ణమనాయుడు అభీష్టానికి వ్యతిరేకంగా కుమారుడు శ్రీ జయకృష్ణ సమావేశం ఏర్పాటుచేసిన ఫలితం ఆ తర్వాత బిల్లులో పెద్దయెత్తున మార్పులకు కారణం అయింది. బిల్లులోని మార్పులు మంచివా? చెడ్డవా? అన్న మీమాంసను అలావుంచితే, రామారావుకు ఒక అభిప్రాయం. అది మంచిదైనా, చెడుదైనా చేరవేయడానికి సరైనమార్గం ఆయన కుటుంబసభ్యులేనని దీనివల్ల తేలిపోతున్నది. మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో రామారావు కుమారులు చేసిన సిఫారసులు కూడ దీనికి తార్కాణం. కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ టిక్కెట్టు ఆ జిల్లా

చంద్రబాబు అంటే మంత్రులు కూడా మండిపడుతున్నారు! శ్రీనివాసులు రెడ్డి మాత్రం బాబుకు దాసోహం పలుకుతున్నాడు!

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఇంటిలో వందలాదిమంది ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకుల సమావేశం జరిగింది. శ్రీ రామారావు స్వయంగా దానిలో పాల్గొన్నారు. ఆ తర్వాత కొద్ది గంటలకే శ్రీ ముద్దుకృష్ణమనాయుడు పదవ తరగతి ప్రశ్నాపత్రం లీక్ అయినందుకు రాజీనామా చేశారు. ఇంతకూ ముఖ్యమంత్రి నివాసంలో ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకుల సమావేశాన్ని ఏర్పాటు చేయించింది ఎవరు? శ్రీ రామారావు పెద్ద మంత్రి, ఇతర నాయకులు ఎవరు ఎన్ని పేర్లు చెప్పినా, ఎవరు ఎన్ని వ్యూహాలు వేసినా చివరకు జయకృష్ణతో సినిమా స్నేహంవున్న బాబూరావుకే అది దక్కింది. రాజకీయనాయకులకంటే, మంత్రులకంటె కూడ ముఖ్యమంత్రి దగ్గర తమ మాట చెల్లుబడి కావాలంటే సరైన మార్గం ఆయన కుటుంబమేనని ఇప్పటికే చాలామంది గ్రహించారు. కుటుంబసభ్యులు ఎవరో ఒకరిని పట్టుకోవడానికి ఇప్పుడు చాలామంది తంటాలు పడుతున్నారు.

మండల ఎన్నికలకుముందు దేవాదాయ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒకరోజు తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు దగ్గరకు వెళ్ళి తమ విధేయతను ప్రకటించారట. శ్రీ రామారావు ఢిల్లీ వెడితే ఇక్కడ ముఖ్యమంత్రి పదవికి వారసుడిగా బాబును తాము పూర్తిగా సమర్థిస్తామని, తమకు ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహం లేదని మనసు విప్పి చెప్పుకున్నారట. చంద్రబాబు అంతకుముందు ఆనం రామనారాయణరెడ్డిని దగ్గరకు చేర్చినారు. ఈమాట ఆనోటా ఆనోటా మారి కొద్ది వ్యవధిలోనే రామారావు చెవిన పడింది. శ్రీనివాసులురెడ్డిని గౌరవంగా చూసే శ్రీ రామారావు వెంటనే ఆయనను పిలిపించి, విషయం ఏమిటని అడిగారట. శ్రీనివాసులురెడ్డి జిల్లా రాజకీయాలలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను, నాయకత్వం విషయంలో తమ అభిప్రాయాలను చెప్పారట. తాము ఢిల్లీ వెళ్లడం, వారసత్వంపై తర్జనభర్జనలు జరగడం విచిత్రంగా వుందని రామారావు బిగ్గరగా నవ్వారట. ఏమైనా దీని పర్యవసానంగా రెండు సంఘటనలు జరిగాయి. ఒకటి- నెల్లూరుజిల్లా మండల ఎన్నికలలో శ్రీనివాసులురెడ్డికే పూర్తి పెత్తనాన్ని నాయకత్వం అప్పగించడం, ఆ తర్వాత మదనపల్లిలో బాలకృష్ణ వారసత్వం గురించి రామారావు ప్రకటన చేయడం సంభవించాయి. శ్రీ చంద్రబాబునాయుడు వారసుడన్న అభిప్రాయం పార్టీలో పెరిగిపోకూడదనే అభిప్రాయంతో, చంద్రబాబుపై సాధారణంగా వున్న వ్యతిరేకతను తగ్గించాలన్న ఉద్దేశంతో రామారావు ఈ ప్రకటన చేశారని తెలుగుదేశం నాయకులు భావించారు. తెలుగుదేశంలో చంద్రబాబు నాయుడి పెత్తనానికి ప్రధాన కారణం ఆయన రామారావు అల్లుడు కావడమే! రామారావు కుటుంబ సభ్యులందరిలోకి చంద్రబాబునాయుడు రాజకీయ చతురుడు కావచ్చుకాని ఆయన అసలు బలం రామారావుతో ఆయనకుగల బంధుత్వమేనని అందరికీ తెలిసిందే! రామారావు ఏ ఉద్దేశ్యంతో మదనపల్లి ప్రకటన చేసినప్పటికీ, చంద్రబాబు పట్టు పార్టీలో ఒదిగిమదిగివున్న వ్యతిరేకత క్రమంగా తీవ్రతరం కావడానికి దోహదం చేసింది. ఇప్పుడు పార్టీలో మంత్రులతో సహా పలువురికి చంద్రబాబుపై పీకల వరకు కోపంవుంది. కొద్దిరోజులుగా జరుగుతున్న కార్పొరేషన్ల నియామకాలతో ఇది మరీ పెరిగింది. గండిపేటలో తనకు అంకితం చేసినవారికే కార్పొరేషన్ పదవులు కట్టబెట్టారన్న విమర్శ పార్టీలో సర్వత్రా వినిపిస్తున్నది. వచ్చే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో పదవులు ఊడతాయని భయపడుతున్న మంత్రులు

—కొరవ 7 వ పేజీలో

'సెకండ్స్' యొక్క విశేషమైన సేల్!

గార్డెన్ వరేలీ 'సెకండ్స్' ఫ్యాబ్రిక్స్.
కోరింది ఎంచుకోడానికి వీలుగా ఎనలేనంత
స్టాక్ సేల్! ప్యూర్-షిఫాన్, టిష్యూ,
జాకార్డ్, యొర్యు, న్యూ క్రైప్ చీరలు,
వరేలీ డ్రెస్ మెటీరియల్స్ మరియు షర్టింగ్స్
కొనండి. 30% డాకా ఆదా చేయండి.

సేల్ ప్రారంభం
శుక్రవారం, 22 మే 1987

స్థలం: అశోకా హోటల్, ట్రంక్ రోడ్,
నెల్లూరు-524 001 (ఆ.ప్ర.)

ఉదయం 10.00 నుండి 7.00 గం॥ వరకు
(అన్ని రోజులూ అమ్మకం వుంది)



Garden VARELI

జమీన్ రైతు

ఆహ్వానం

3-6-1987 బుధవారం సాయంత్రం **6.30** గంటలకు

నెల్లూరు టవున్‌హాలులో జరుగు

'జమీన్ రైతు' స్థాపక సంపాదకుడు నెల్లూరు

వెంకటరామానాయుడుగారి జయంతి సభలో

సమకాలీన పత్రికారంగంపై ఉపన్యసించి

'విశాలాంధ్ర' దినపత్రిక సంపాదకుడు

శ్రీ సి. రాఘవాచారిగారు

రామానాయుడుగారి పురస్కారం స్వీకరిస్తారు.

ఈ సభకు

శ్రీ వి. అనంతరామయ్య

అధ్యక్షత వహిస్తారు.

తాము తప్పక విచ్చేయవలసిందిగా ప్రార్థన

నమ్మిన సిద్ధాంతంకోసం నిజాయితీ నిర్భీతులతో నిలకడగా నిలబడగల కొద్దిమంది పత్రికా సంపాదకులలో ఒకరు

'విశాలాంధ్ర' రాఘవాచారి

అభ్యుదయ రచయితల, కళాకారుల సంఘాల సంస్థాపకుల్లో ఒకరైన ప్రముఖ పాత్రికేయుడు, విశాలాంధ్ర సంపాదకుడు శ్రీ సి. రాఘవాచారిని ఎంపిక చేశారు. తెలుగు పత్రికారంగంలో అమీర్‌రైతు, విశాలాంధ్ర-దారులు, గమ్యాలు వేరైనా - ఉద్యమ స్ఫూర్తి ఒక్కటే. ఉద్యమాలతో పెరిగి, నడుస్తున్నవే! అమీరాబాద్ రైతు ఉద్యమ నిర్వాహకుడు ఒక సాధనంగా రామానాయుడుగారు అమీర్‌రైతును స్థాపించి, కొనసాగిస్తే రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికోసం ఒక్కటి. అప్రతిహతంగా నడుస్తున్న దినపత్రిక విశాలాంధ్ర. ఆ దృష్టితో చూసినప్పుడు అమీర్‌రైతు అవార్డు విశాలాంధ్ర సంపాదకుడికి ఇవ్వడం సముచితమే కదా!

విశాలాంధ్ర సంపాదకుడుగానే కాదు-వ్యక్తిగా కూడా రాఘవాచారిగారు ఈ అవార్డుకు అన్నివిధాలా అర్హులే! సమకాలీన తెలుగు పత్రికారంగంలో విలువలు, నిజాయితీ, నిర్భీతి, నమ్మిన సిద్ధాంతంకోసం నిలబడగలిగిన ధీరత్వం కలిగిన కొద్దిమంది సంపాదకులలో ప్రథమశ్రేణిగా నిలబెట్టదగినవారు రాఘవాచారిగారు.

పాత్రికేయుడుగా అమిత శాంతంతో, విజ్ఞానఖనిగా అపార మేధాసంపత్తితో ఆయనకలం ముగ్గుబుట్టగా మారిపోయింది.

రాఘవాచారిగారి రూపం చూసిన ఎవరైనా, ఆయనవయస్సు 48 సంవత్సరాలే నంటే నమ్మరు: ఆయన జ్ఞానవృద్ధుడే కాని వయోవృద్ధుడు కాదని చెప్తేకాని తెలుసుకోలేరు.

రూపంలోనే కాదు, ఆయన జీవితంలో కూడా ఆ వైరుధ్యం కనిపిస్తుంది. రాఘవాచారిగారు పుట్టింది సనాతన శ్రీవైష్ణవ కుటుంబంలో! జనగామ తాలూకా శిలాపురం ఆయన స్వగ్రామం. మహాకవులు పోతన, పాల్కురికి సోమనాథుడి స్వగ్రామాలు శిలాపురానికి సమీపంలోనే వున్నాయట. ఆయన పాండిత్య ప్రతిభపై ఈ మహాకవులు పుట్టిన నేల గాలి ప్రభావం వుందేమో!! ప్రాచీన



శ్రీ రాఘవాచారి

బ్రాహ్మణ కుటుంబాలలో సాధారణంగా జరిగినట్లే రాఘవాచారిగారుకూడా 8 ఏట వరకు ఇంట్లోనే తెలుగు, సంస్కృతం, ఉర్దూ అభ్యసించారు. 10 ఏటదాకా పామ్నూరు సంస్కృత పాఠశాలలో కావ్యాల పఠనం.

అక్కడినుంచి అంతా ఇంగ్లీషు చదువే! హైదరాబాదులో మ్యాట్రిక్ ఫైనల్ పూర్తిచేసిన తర్వాత 1956-58 మధ్య నిజాం కాలేజీలో ఇంజనీరింగు చదివారు. 60 లో వరంగల్ కళాశాలలో బి ఎస్ సి పూర్తిచేశాక, 64 ప్రాంతానికి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి, ఎల్ ఎల్.ఎం పట్టా స్వీకారం! ఇన్ని చదువులు చదివినా, చదువుల సారమెరిగినా చివరకు ఆయన దృష్టి మాత్రం జర్నలిజంపై ప్రసరించింది.

న్యాయవాద విద్యాభ్యాసం పూర్తికాగానే ఆయన హైదరాబాదులో విశాలాంధ్ర విలేఖరిగా కుదురుకున్నారు. నాలుగేళ్ళ తర్వాత ఢిల్లీ పత్రికలు 'పేట్రియట్' 'లింక్' లకు హైదరాబాదు విలేఖరిగా నియమితులైనారు. 71 లో విశాలాంధ్ర సంపాదకవర్గంలో పని; ఒక్క సంవత్సరంలోనే ఆయనకు సంపాదకుడిగా ప్రమోషన్ లభించింది. అప్పటికి రాఘవాచారిగారి వయస్సు 33 సంవత్సరాలే. ఇంత చిన్నవయసులో ఒక దినపత్రికకు సంపాదకుడుగా ఎదగడం విశేషమైన విషయం. అప్పటినుంచి ఇప్పటివరకు కూడా విశాలాంధ్ర ఆయన నేతృత్వంలోనే నడుస్తోంది.

రాఘవాచారిగారు మంచివక్త. మాట్లాడే అంశం ఏదైనా సమగ్రంగా, శ్రోతలను ఆకట్టుకునేవిధంగా మాట్లాడగలరాయన. అపారమైన పాత్రికేయ అనుభవం, మంచివాగ్ధాటి కలిగినవారు కావడం వల్లనే ఉస్మానియా, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాలు ఆయన్ను తమ జర్నలిజం విద్యార్థులకు ప్రత్యేకతో ధకుడిగా నియమించుకున్నాయి. భవాన్స్ జర్నలిజం ఇన్‌స్టిట్యూట్‌లో కూడా రాఘవాచారిగారు ధ్యాపకత్వం నెరపుతున్నారు.

కాలేజి స్థాయినుంచి విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనడంవల్ల ఆయన జర్నలిజంలో కార్మిక నాయకుడుగాకూడా ప్రసిద్ధికెక్కగలరు. రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి 69-70 మధ్యకాలంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1973 లో తూర్పు జర్మనీ వంటి దేశాలు పర్యటించారు. విజయవాడలో ఏ సాహిత్యసభ జరిగినా రాఘవాచారిగారిపాత్ర వుండితీరుతుంది రేడియో, టివి కార్యక్రమాలు ఆయనకు పరిపాటియే!

రాఘవాచారిగారు తెలుగుకే పరిమితం కాకుండా ఆంగ్ల పత్రికారంగంలో అడుగు పెట్టివుంటే ఈపాటికి జాతీయ స్థాయి జర్నలిస్టుగా గుర్తింపు పొందివుండేవారనడం అతిశయోక్తికాదు. 'పేట్రియట్' వంటి కొన్ని జాతీయపత్రికలు ఆయన్ను ఆహ్వానించాయికూడా!

పాత్రికేయుడుగా, రచయితగా, వక్తగా, ఉద్యమ కార్యకర్తగా రాఘవాచారి ప్రతిభ నిరుపమానమైంది. అందుకే ఆయనకి ఏకాది రామానాయుడు అవార్డు ప్రదానం. ★

మీకు తెలుసా?

ఆయుర్వేద వైద్యవిధానాన్ని ఎందుకు ప్రోత్సహించాలి? శాస్త్రీయమైనది మరియు ప్రాచీనమైనది కనుక. ఇతర వైద్యవిధానాలకంటే ప్రకృతికి సన్నిహితమైనది కనుక. వహజరోగ నిరోధకశక్తి తగ్గించకుండా వ్యాధి నివారణచేయు వైద్యవిధానం ఆయుర్వేదమే! వేరే శరణ్యంలేదు.

'ఎయిడ్స్ వంటి' వ్యాధులు-అతిగా మందులవాడి సహజరోగ నిరోధకశక్తిని కోల్పోవటం వలన వచ్చినవే. నిస్సంకోచంగా ఆయుర్వేదమును మన ప్రాచీన మహర్షులు ప్రసాదించిన విశిష్ట వైద్యవిధానం.

సంప్రదించండి :

డా॥ దూబగుంట భాస్కరరావు

హెర్బ్‌టోన్ తయారీదారులు

కావలి. నెల్లూరు జిల్లా

అడ్రసు మార్పు

మా ఖాతాదార్లకు తెలియజేయ పేమనగా మా అంగడి కన్యకల హాస్పిటల్ దగ్గరనుండి

పాత పెద్దాసుపత్రిరోడ్, సంతపేట నాటుకొయ్యల అంగళ్లదగ్గరకు

మార్పుబడినది. మా ఖాతాదార్లు గమనించ ప్రార్థన.

నాళం రమణయ్య

11/128 పాతపెద్దాసుపత్రిరోడ్డు, నాటుకొయ్యల అంగళ్లవద్ద

సంతపేట (ఫోన్: 3905) నెల్లూరు

"షో" పెంకులు, శానిటరీ మరియు డ్రైనేజి అన్నిరకముల సామానులు తక్కువ ధరలకు అమ్ముచున్నాము.

పినాకిని తీరం

బియ్యం గిరాకీ అయితే...

బియ్యం ధర పెరిగినా, అవి కరవైనా నెత్తినోరు బాదుకోవాలిగాని బీరు సీసాల ధర పెరిగితే బెంగ ఎందుకండి? వైన్ మర్చంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు నెల్లూరులో ఒక ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి బీరుమీద పన్నులు పెరిగిపోయి అమ్మకాలు తగ్గిపోయి, వ్యాపారస్తులు నష్టపోతున్నారని, సుంకాలు తగ్గించమని ప్రభుత్వాన్ని ప్రార్థేయపడడం చదివినప్పుడు నాకు పైవిధంగా అనిపించింది.

త్రాగుబోతులైనా మధుసూదనరెడ్డిగారి ప్రకటనకు మద్దతివ్వడానికి బీర్లు విస్కీలు, విస్కీలు గిస్కీలు కొట్టేవాళ్ళెందరు? పత్రికాముఖంగా త్రాగుబోతుల ఎంతకాలపు దౌర్భాగ్యం కాబట్టి తాటికల్లు మీదనో, ముఖ్యమంత్రిగారి వారుణి వాహినిమీదనో, పన్ను పెంచివుండి, మధుసూదనరెడ్డిగారు చేసినట్లు ఎవరైనా ప్రకటనచేసివుంటే లక్షలాది వేలు లక్షల మంది రెడ్డిగారూ జిందాబాద్, మీకే మా ఓటు అంటూ నినాదాలుచేసికొంటూ మూగివుండేవారు! బీర్ బాబులు కులీనులు సేవిస్తారుగాని వైటుకు రావాలంటే సిగ్గు అడ్డువస్తుందిగదా!

జర్మనీలో కాలోబీర్లకంటే బీర్‌నే ఎక్కువగా వుపయోగిస్తారట. మనదేశం కూడా అంతటి సంపన్న స్థితికి వచ్చిన పుడు బీరుమీద పన్ను పెరిగినా, దాని ధర ఎక్కువైనా ఆందోళన వస్తుంది. కాని ఇప్పుడు ప్రజల ఆందోళనంతా నీటి కొరత, నింగినితాకుతున్న నిత్యజీవితావసర వస్తువుల ధరలు వగైరా వగైరా.. వాటి విషయం తప్ప బీరు సీసాలంగతి మాట్లాడితే ఏమిగాదు, అనేవారేగాని సానుభూతి చూపేవారుండరు.

బీర్లు బ్రాందీలు, వైన్లు విస్కీలు, రమ్ములు జిమ్ములు ఇటువంటి సరుకుమీద ఇప్పటికి పెంచిన పన్నులు చాలవు; ఇంకా పెంచాలి; ఇంకాఇంకా పెంచాలి; మరీమరీ పెంచాలి; దెబ్బతో లబోదిబో కోటీశ్వరులు అయిపోతున్న అదృష్టవంతులుమాత్రం ఆందులాటులో వుండేటట్లు ఆ మత్తుపదార్థాల ధరలు వుండాలి అల్పస్వల్పంగా పన్ను లు పెంచటంవల్ల కాస్త మొక్కితే అందులాటుకు తున్నందువల్ల చాలామంది నాశనమైపోతున్నారు. పెద్ద వర్గాలు సంభవిస్తున్నాయి అవినీతి, అక్రమం, అన్యాయార్జన వంటి అవగుణాలకు నెలవులై పతనమైపోతున్నారు మధ్యతరగతివారు. పన్నులు పెరిగి మత్తుపదార్థాల ధరలు అందుబాటు కాకుండాపోతే ఆ వర్గం వారైనా బాగుపడే అవకాశముంటుందని ఆశ! నమ్మకం మాత్రం కాదు!

ఖరీదైన మత్తుపదార్థాలవల్ల సంపూర్ణ పెద్దగా చెడిపోయేదేమీలేదు; కల్లు సారాయిలవల్ల పేదవారి బతుకు బొర్లు గుల్లాపడుతోంది; రోగాలు, దౌర్జన్యాలు, రౌడీజాలు, రక్తపాతాలతో నరకప్రాయంగా తయారైనాయి హత్యమీరిన త్రాగుడు మనిషిని పశువును చేసింది: మనిషి మనిషి మధ్య మానవసంబంధాలను మంటగలిపింది. స్వేచ్ఛగా, పుష్కలంగా సారాయి సరఫరాచేస్తూ, కావలసినట్లు కల్లు అనుమతిస్తూ రెండురూపాయల కిలో బియ్యం, సగంధరకే చీరలు ధోవతులు, ప్రతిఒక్కరికి గృహం అనే సంక్షేమ కార్యక్రమాలను ఏకరువు పెట్టడం వ్యర్థం త్రాగుడువల్ల రోజుకు ఇరవై ముప్పై రూపాయలు సంపాదించే వ్యవసాయకూలీ కుటుంబం తమకు రావలసిన రెండు రూపాయల కిలో బియ్యాన్ని పూర్తిగా ఒక్కనెలలో కూడా తీసుకోలేకుండా వున్నారనే సత్యాన్ని ప్రభుత్వాధినేతలు గమనించడం అవసరం. కల్లు సారాయి పాటపు సొమ్ముతో ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలు నివ్వలేదు.

పరిస్థితి వచ్చు తరుక్కుపోయేట్టుగా వుంది. వర్తిలో ముస్కులు నోరు మూసుకొని బ్రతకాల్సిన దౌర్భాగ్యస్థితి ఏర్పడింది. సామాన్యప్రజలు శ్రేయస్సు మ

—రెండవ 10 వ పేజీలో

మిద్దె యిల్లు అమ్మబడును

మంచి వ్యాపార కూడలిలో టెలిఫోన్ ఆఫీసు యెదుట (old post office road) 60 అంకణముల కట్టుబడి షాపింగ్ గదులు 34 అంకణముల ఖాళీ స్థలము చేరి వున్నది.

వివరములకు ఈ క్రింది అడ్రసులో సంప్రదించండి.

బి. గంగాధరరెడ్డి

పొగతోట-నెల్లూరు ఫోన్ : 4960

ముస్తాబులో మార్పు!



లోధ్ర

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

జమీన్‌రైతు

సిగ్గు చేటు!

మిరట్, సిక్రీ, గుజరాత్ మతకల్లోలాలు ప్రతి భారతీయుడు సిగ్గుతో అవమానంతో తలదించుకోవలసిన విషాద సంఘటనలు!

ఎటువంటి చెలంలో అనేకదేశాల తరహా మతకలహాలు చెలరేగుతూనే వున్నాయి వాటి: సిక్రీ, మిరట్, అహమ్మదాబాద్‌లు ఈ మత మారణహోమాలకు కొత్తవిలయాలా అనిపిస్తున్నది. ఇప్పటి విషయమే తీసుకుంటే మిరట్ మహానగరం మత మహగ్నిజ్వాలలతో పది పదిహేనురోజులపాటు దహించుకొనిపోయింది; పట్టణమంతా కర్ఫ్యూ కారుచీకట్లలో అన్నిరోజులు వుండిపోయిన దురదృష్టకర వన్నివేశం ఇటీవల శతేమానంనిపిస్తుంది. మత దురహంకార మహమ్మారి మిరట్ ప్రక్కగ్రామాలకుకూడా వ్యాపించినట్లుంది. పాత సిక్రీకూడా తరచు మతకల్లోలాలతో సతమతమైపోతున్నది. గుజరాత్‌లోని అహమ్మదాబాద్ సరేసరి, గుజరాత్‌లో అనేక పట్టణాలు మత కలహాలకు లోనుకావడం మామూలైపోయింది. దేశంలో మరికొన్ని పోట్లకూడా మతకలహాలు చెలరేగుతున్నాయి కాని, అంత తీవ్రంగా ప్రమాదకరంగా వుండడంలేదు.

మత తత్వాలేకాదు అన్నివిధాలైన సంకుచిత తత్వాలతో, స్వార్థపరేరణలతో దేశం నాశనమైపోతున్నది. స్వాతంత్ర్యం వచ్చి నలభై ఏళ్ళయినా దేశం అన్నివిషయాల్లో కుంటుపడలేదు. మత కుల ప్రాంత భాషాభేదాలు తమకు అవసరమైనపుడు, అవసరమైనపోట రాజకీయనాయకులు వ్యక్తిగతంగానూ, పార్టీలపరంగానూ రెచ్చగొట్టి తమ స్వార్థప్రయోజనాలకోసం దేశ సమైక్యతను, ప్రజల సోదర భావాన్ని, మతసామరస్యాన్ని భంగపరచి కల్లోలాలసృష్టిస్తున్నారు.

మతసామరస్యంకోసం దేశం ఎంత మూల్యం చెల్లించింది? దేశ విభజనకు తలవొగ్గింది; జాతిపిత మహాత్మగాంధీని బలిపెట్టింది; ఎన్నో వేల లక్షల ఐహాయక ప్రాణాలను హారతికర్పూరంగా సమర్పించింది. అయినా హిందూ ముస్లిం భేదాలు తలఎత్తుతూనే వున్నాయి; స్వాతంత్ర్య సమర చరిత్రలో సువర్ణాక్షర లిఖితమైన పాత్రను నిర్వహించిన మిరట్ నగరవాసులు హిందూ ముస్లిం లేదాలతో కొంతలు కోసుకుంటున్నారంటే, తలలు నరుక్కుంటున్నారంటే; మహాత్ముని స్వరాష్ట్రమైన గుజరాత్‌లోనే ఈ ఘోరాలు జరుగుతున్నాయంటే దేశ దౌర్భాగ్యమనుకోవాలి!

భాషాప్రయుక్తంగా రాష్ట్రాల విభజన జరిగింది; అన్ని రాష్ట్రాలవలెనే పంజాబు, హర్యానాలు వేరైనాయి. భాషాప్రయుక్తంగా విభజన జరిగినా ఏ రాష్ట్రంలోనైనా అల్పసంఖ్యాకులు వుండకుండా పోరు. పంజాబులో హిందీ మాట్లాడే హిందువులు, హర్యానాలో పంజాబీ మాట్లాడే సిక్కులు వుండిపోవడం అనివార్యం. ఆటుంటప్పుడు ఒకరాష్ట్రంలో ఇంకొక భాషవారు నిశ్శేషం కావాలని, ఏ రాష్ట్రానికారాష్ట్రం స్వతంత్రంకావాలనేదుర్బుద్ధి ఎన్నిసంవత్సరాల తర్వాత కల్లడం దేశం చేసుకున్న పాపంకాక మరేమనగలం? కుల వర్గతత్వాలు దేశాన్ని క్రుంగదీయడం రోజురోజుకు ఎక్కువైపోతున్నదంటే కారణమేమని చెప్పుకోగలం?

ప్రజల మానసాలు విషతుల్యమైనవనుకోవడమా? లేక అమాయకమైన, పవిత్రమైన వారి హృదయాలు అన్నిరకాల విద్వేషాలతో నింపబడివనుకోవలెనా? పంజాబులో బర్నాలా ప్రభుత్వాన్ని తొలగించిన ప్రభుత్వం, మిరట్ కల్లోలాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వీరబహదూర్ సింగ్‌ను గద్దెదింపలేదని ఆంధ్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వ్యాఖ్యానించారు. పంజాబు సమస్యకు, మిరట్ సమస్యకు సామ్య సంబంధాలేమయినా వున్నాయా? కాంగ్రెస్ మీదనో, ప్రధాని రాజీవ్‌గాంధీమీదనో ప్రజలలో వ్యతిరేకతను ద్వేషాన్ని కల్పించాలనే దురుద్దేశ్యంతో చేసిన ప్రకటన ఇది. పార్లమెంటులోని విరు ప్రతిపక్షాల నాయకులు మతకల్లోలాలతో కతకతలాడుతున్న మిరట్‌కువోయి తమకు స్వేచ్ఛలభించలేదని ప్రభుత్వంమీద నిందలు వేయడానికి సమయమా ఇది?

కొన్ని రాజకీయ పార్టీలు, కొందరు రాజకీయ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు; అన్నిరకాల కల్లోలాలకు అజ్యం పోస్తున్నారు; ప్రజలు జాగ్రత్తలై వారి ఎత్తుగడలను త్రిప్పికొట్టగలిగిన స్థితికి వచ్చినపుడుకాని మతకల్లోలాలు, వేర్పాటు ఉద్యమాలు, భాషా ప్రాంత భేదాలు సమసిపోవు.

జమీన్ రైతు

25-5-1987

అమెరికాలో మద్యపాన నిషేధం

మద్యపానాన్ని తొలగించాలని యావత్ ప్రపంచంలో ప్రచారమైన ప్రచారాన్ని ప్రభుత్వాలుగాని, ప్రజలుగాని ఎవరూ పట్టించుకోవడంలేదు. అమెరికాలో మద్యపానాన్ని నిషేధించాలని ఉద్యమాలు ప్రారంభమైనప్పుడు ఆ ఉద్యమాన్ని ఎవరూ పట్టించుకోలేదు. ఆ ఉద్యమం ఎంతో బలపడిన తరువాత ప్రభుత్వాలు దాన్ని పట్టించుకోవడం ప్రారంభించాయి

జపాన్‌చే 'జార్' ఓటమి- ఇండియాలో వందేమాతరం

బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని ఏవిధంగా దోపిడి చేసిందో ప్రొఫెసర్ చెప్పారు. బ్రిటిష్‌వారు తమ దోపిడి సాధనాలైన రైల్వే వేశారు. భారతదేశం యొక్క నాటి రేవులు బ్రిటిష్‌వారి రైల్వేల ద్వారా బ్రిటిష్ మిలిటరీ పార్టీలు మారిపోయాయని, ఆ కాలంలోనే ఆయన చెప్పింది చాలా సత్యం. ఎంగెల్స్ కూడ ఈ విషయం గూర్చి కొంత చెప్పారు. అది వెలికిగూడ పరిస్థితి అనిపిస్తుంది (అనివృద్ధి దుష్ఫలితం) గ్రామాలలో వంట గ్రామాలనుండి బయటకిపోవడం, బయటనుండి దిగుమతి చేయబడ్డ సరకులు గ్రామాలకు రావడం మొదలైంది. ఇంతో మ్మిదవ శతాబ్దాంతంలో, జరవైయవ శతాబ్ది ఆరంభ దశలో, 1880 లో మద్రాసు రాష్ట్రంలోవున్న 1610 మైళ్ల రైలుమార్గం 1911 వచ్చేనాటికి 3869 మైళ్ళు పెరిగింది. నేడు ఇంకా ఎంతో పెరిగిందనుకోండి కాని ఆనాడు ఈ పెరుగుదల చాలా ముఖ్యం. రోడ్లు అధికంగా పెరిగినవి జనం ఒకచోటనుండి ఇంకోచోటికి పోవడం జరగడంవల్ల సమాజంలో మార్పులు రావడం ప్రారంభమయింది. తిండిగింజలకు బదులు, వాణిజ్యాభివృద్ధికై పొగాకు, ప్రత్తి, వేరుశెనగ పండించడం పెద్ద రైతులు ధనసూర్తిం చడం జరిగింది. ఆకరైత్లు, పెద్దవ్యాపార కేంద్రాలు ఈ సరకుల ఎగుమతి దిగుమతులకు వసతులు పెద్దపెట్టున జరిగాయి. అందుకనే మెట్ట ప్రాంతాలైన కనిగిరి, పొదిలి, దర్శి, ఆత్మకూరు, రాపూరు అభివృద్ధి కేకుండా అట్లాగే వుంటినవి నెల్లూరు, కోవూరు తాలూకాలు మాత్రం పురోగమించాయి.

> ప్రొఫెసర్ శేషాద్రి
> ఆలోచనలు
> అభిప్రాయాలు
> ఆవేదనలు

అయితే కరువు కాటకాలు ప్రజలను పీడి చేవి. ఇప్పుడు కరువనేది, మనూ చికం, ప్లేగు కలరాలతోపాటు మరుగున వడిందికదా! 1878 లో అనుకుంటా ధాతుకరువు అని పెద్దవాళ్లు చెప్పేవారు; ఆ కరువులో జనం ఇంకమట్టి కూడా తిని మేద్రాధను తీర్చుకున్నారట. 1944 బెంగాల్ కరువు చూ దామ. అప్పటికి దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. కాని ధాతుకరువులో జనం పురుగుల్లా చచ్చారు. అడిగే దిక్కులేదు 35 లక్షల జననష్టం అని నర్కారు అంచనా రూపాయికి 14½ సేర్లబియ్యం అమ్మేది 1901 కి రూపాయికి 11 సేర్లు అయింది. ఇప్పటివ స్థితితో దాన్ని పోల్చలేము. నాకు తెలిసి నెల్లూరులో రూపాయికి 8 సేర్లు మొలగొలుకుల బియ్యం వచ్చేవి.

పోలీస్ ఫుణ్యాన, శాస్త్రీయ ప్రపంచవిప్లవ యుగ దేశంలో తగ్గింది రవాణాలో విప్లవం సేద్యపరికరాలు, రసాయనిక ఎరువులువచ్చి ఈదేశంలో ఆకలికరవ్చే జనం పోతున్నారా అని ప్రశ్నించవలసి వస్తున్నది. నేడు.

1885 లో కాంగ్రెస్ సంస్థను స్థాపించారు. పొంగే పాత్రలో ఆవిరిని ఒపిక అవధి కలిగిస్తుంది కాబట్టి ఆవిరిని బైటకి వదలానికి ఒక మంచి 'సేఫ్టీ వాల్వ్' వుంటే ఒత్తిడి తగ్గిపోతుంది. ప్రజాందోళన అనే ఆవిరిశక్తిని పెరగనీయకుండా ఒత్తిడి తగ్గించేందుకని నిర్మించిన 'సేఫ్టీ వాల్వ్' కాంగ్రెస్! బ్రిటిష్ వారు తెలిసిచేసినవిషయమే ఇది. వెడర్‌బర్న్, హ్యూమ్ కాంగ్రెసును స్థాపించారు. డబ్ల్యు. సి. బెనర్జీ ప్రథమ అధ్య

—తరువాయి 8 వ పేజీలో

మండల ఎన్నికలు- బూతువారిగా ఓట్లు

మర్రిపాడు

	కాం	తె.దే.
వెంకటాపురం	123	9
నాలో...	598	—
బ్రాహ్మణపల్లి	479	42
కంకసముద్రం	441	32
,,	608	54
కృష్ణాపురం	475	64
బూదవాడ	73	223
తిమ్మాయపాలెం	131	63
పిడిలగుంట	197	193
చిరకపాడు	292	177
పెగళ్ళపాడు	149	239
నాగినేని గుంట	406	93
సింగనపల్లి	320	203
కదిరినాయుడు పల్లి	74	214
పడమటినాయుడుపల్లి	185	382
అనంతపురం	314	46
చుంచులూరు	109	205
,,	143	244
తిక్కవరం (కల్లపేట)	37	500
,, ,,	48	393
మర్రిపాడు	124	255
,,	137	264
ఇస్కపల్లి	174	122
అర్లపాడు	295	128
ఖాదర్‌పూరు	272	40
ఆల్లంపాడు	99	157
పొంగూరుకండ్రిగ	55	318
కేతిగుంట	146	351
పొంగూరు	187	187
,,	205	165
భీమవరం	156	278
,,	134	389
నెర్దనంపాడు	179	152
పోలిరెడ్డిపల్లి	226	296
చిన్నమాచనూరు	125	261
కదిరినేనిపల్లి	132	85
నందవరం	246	196
రాంపల్లి	223	31
రామానాయుడుపల్లి	503	147
ఖాన్‌సాహెబ్ పేట	107	42
డి. సి. వెంకన్నపల్లి	464	202
కోనసముద్రం	57	164

దొరవారిసత్రం

	తె.దే.	కాం.
నెలబల్లి	384	308
నెల్లూరుపల్లి	186	190
ఏకొల్లు	283	424
,,	238	450
వేదాంతపురం	172	169
,,	177	166
వెదురుపట్టు	244	266
బూదూరు	283	173
ఉచ్చూరు	231	260

—తరువాయి 8వ పేజీలో

శ్రీ సరస్వతి విజ్ఞాన విహార్

ఇంగ్లీషు మీడియం స్కూలు

16/1147, గాంధీనగర్, నెల్లూరు-524 001

1) క్రమశిక్షణ, స్వాభిమానము, జ్ఞానసముపార్జనాశక్తి, శ్రేష్ఠాచరణ గౌరవ భావాలు, దేశ-దైవభక్తి పెంపొందించడం ద్వారా శారీరక, మానసిక నైతిక, సాంఘిక, ఆధ్యాత్మిక శిక్షణంతో సంపూర్ణత్వం సాధించి తనకాళ్ళ మీద తాను నిలబడగల "వ్యక్తి నిర్మాణము" 2) గరిష్ఠ ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1 : 15 తరగతి పరిమితి 25 3) సంస్కృతం, ఆంధ్ర ఆంగ్ల హిందీ, భాషల భావనతోకూడ ప్రత్యేక శారీరక సంగీత, నృత్య కళలలో శిక్షణలు కలవు. 4) బస్సు సౌకర్యం, ఆవాస (హాస్టల్) వసతి కలదు. 5) శిశు L. K. G., U. K. G. నుండి V వరకు తరగతులు జరుగుచున్నవి. 6) క్రమబద్ధమైన శిక్షణ, సామర్థ్యముగల మా ఉపాధ్యాయ బృందంలో చేరడానికి అనుభవము అర్హత కలిగిన ట్రైన్డు టీచర్లు కావలెను.

నిర్వాహకులు

ఫోన్ : 6222 శ్రీ సింహపురి విద్యాసంస్కృతి సమితి (రిజిస్టర్డు ట్రస్ట్) నెల్లూరు.

Horsley Hills School

Horsley Hills (Via) Madanapalle.

ADMISSION NOTICE

An English Medium Residential Public School, following I. C. S. E. affiliated to the Council for Indian School Certification Examination, New Delhi for boys & Girls.

Salubrious climate, with decent aminities, Qualified and devoted staff. Surroundings ideal for healthy physical and intellectual growth of young children,

The school aims at teaching self-reliance, integrity of character and all-round development of personality and high academic excellence.

a) Few seats available from Std. 1 to VIII.

b) Admission to standard XI I. S. C. with Chemistry, Physics, Biology, Mathematics and English Language. Unique feature simultaneous special coaching for Engineering, Medicine and N. D. A. Entrance Examinations. For further particulars please apply to principal.

"ఛార్లీల్లో 'అపోలో' కు చాలాదూరం- జిల్లా విలువల్లో మాత్రం మించిపోతాం"!

నెల్లూరులో 29 తేది "భూమిపూజ" చేసుకోబోతున్న 'మదర్ మీరా' ఆస్పత్రి ఇటు పేదలకు, అటు ధనవంతులకూడా అందుబాటులో వుండగలదని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. గోపాలరెడ్డి చెప్పారు. 26 తేది ఉదయం పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన అపోలో సాంకేతిక సహకారం కాబట్టి ఛార్జీలుకూడా అట్లేవుంటాయని భయపడవలసిన అవసరంలేదని, నెల్లూరులో సాధారణ ఆస్పత్రులకు ఏమాత్రం అధికంకానిరీతిలో రేట్లు వుంటాయని అన్నారు. అయితే వైద్యవిధానాలు, ప్రమాణాలుమాత్రం పోలోకు సరితూగేటట్లు చూస్తామన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఒక ఆసక్తికరమైన విషయం చెప్పారు. మద్రాసులోని అపోలో, విజయ వంటి ఖరీదైన ఆస్పత్రులలో 75 శాతం వ్యాపారం నెల్లూరు, ప్రకాశంజిల్లాల రోగులతోనే జరుగుతూందట. ఇందులో 40 శాతం రోగులు తమ ఆస్పత్రికి తరలిరాగలరని అంటారాయన.

మదర్ మీరా ఆస్పత్రిలో రోడ్డు ప్రమాదాలు, హృద్రోగం వంటి అత్యవసర చికిత్సలకు ఎదుర్కోవడానికి అధునాతన సౌకర్యాలు, యంత్ర పరికరాలు, అంబులెన్స్ ఏర్పాట్లు వుంటాయని తయారు చేసిన సౌకర్యంకూడా కల్పిస్తామని చెప్పారు. 3 కోట్లు వ్యయంతో ఏడాది వ్యవధిలోగా నిర్మాణం పూర్తికానున్న ఈ ఆస్పత్రికి 29 తేది భూమిపూజ జరుగుతుంది.

మేనేజర్ల కృతజ్ఞత

సమితులలో మేనేజర్లుగా పనిచేస్తుం

> నెల్లూరు
> సంగతులు

డిన వారిని మండల అభివృద్ధి అధికారులుగా నియమించడానికి ప్రభుత్వం అంగీకరించినందుకు ముఖ్యమంత్రికి రెవిన్యూమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు- నెల్లూరు మేనేజర్ల సంఘం సభ్యుల తరఫున శ్రీ గోపి దురెడ్డి

జాతీయ పోటీలకు నెల్లూరు బాలికలు

జబల్‌పూర్‌లో జూన్ 1 తేదినుంచి జరుగనున్న జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు నెల్లూరు బాలికలు వలగురు ఎంపికైనారు. ఆంధ్రప్రదేశ్ జట్టుతో

—తరువాయి 10 వ పేజీలో

శ్రీ లక్ష్మి ఇంగ్లీషుమీడియం అప్పర్ ప్రయిమరీ స్కూల్

సంతపేట - నెల్లూరు (రికగ్నయిజ్‌డ్)

వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభం తేది 8-6-87 అరవ తరగతి ప్రవేశ పరీక్షలు వ్రాయగోరువారు 4-6-87 తేది లోపల పేర్లు నమోదు చేయించుకొనవలెను. అడ్మిషన్లు 1-6-87 తేది నుండి స్వీకరించబడును. శిక్షణ పొందిన ఉపాధ్యాయినుల నుండి ఉద్యోగముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి

సెక్రెటరీ & కరస్పాండెంటు.

దంపూరులో మాగాణి అమ్మబడును

నెల్లూరుకు దగ్గరలో దంపూరు గ్రామములో మంచి మాగాణి భూమి సుమారు 2½ ఎకరములు అమ్మబడును. వివరములకు :

అన్నవరపు లలితమ్మ

W/o. అన్నవరపు చైతన్యకృష్ణమూర్తి

16/1075 జానుభేలవారి అగ్రహారం

పొగతోట - నెల్లూరు.

మోటార్ల సంతర్పణలో లక్షల గోల్మాల్!

[illegible]

> "సూపర్‌వైజర్లను మేనేజ్ చేసుకోగలిగిన వారికే మోటార్లు వచ్చాయి; వారు రెకమెండ్ చేసినవారికే నేను ఇచ్చాను"
>
> — పి. డబ్ల్యు. డి. ఇ. ఇ.

> "లంచాలకే పన్నెండుశాతం ఖర్చు; అది చాలదంటే మూడువేల ముడుపు; బిల్లు ప్రకారం వస్తువుల నివ్వడం మా వల్ల ఎట్లా సాధ్యం?"
>
> —ఒక అంగడి యజమాని

[illegible]

—కొరవ 10వ పేజీలో

లంకెబిందెలున్నాయంటే వెర్రిగా నమ్మారు!

[illegible]



లంకె బిందెలకోసం నెల్లూరు పి డబ్ల్యు డి. ఆఫీసు కాంపౌండులో భూదేవిని బద్దలుచేస్తున్న దృశ్యం.

పి. డబ్ల్యు. డి. ఆఫీసు కాంపౌండును నిలువులోతు త్రవ్వి వదిలారు!

[illegible]

ప్రారంభించారు. ఈవార్త ఎట్లా ప్రాకిందో గాని ఎక్కడెక్కడి జనమో వేలంవెర్రిగా, ఈ వెర్రిచేష్టను చూడడానికి వచ్చారు. వారిని అదుపుచేయడానికో లేక బయట పడే వజ్రాలమూటను భద్రంచేయడానికో గాని పోలీసులు కూడా తుపాకులు పట్టుకుని దిగారు. ఉత్సాహవంతులు రెవిన్యూ అధికారులుసైతంవచ్చి గుంటలో తొంగి చూచి, లంకెబిందెల గుర్తులు కన్పడతాయేమోనని ఆత్రంగా పరిశీలించి వెళ్లారు.

రెండు రోజులపాటు జరిగింది ఈ ప్రహసనం. పిడబ్ల్యుడి కార్యాలయ ఆవరణంలో ఏడెనిమిదిచోట్ల నిలువులోతు గుం

—కొరవ 10వ పేజీలో

Sri Sarada English Medium U. P. School

(RECOGNISED)

Stonehousepet, NELLORE

It is hereby informed to the public that class VIII is being opened in our institution during 1987-88 and the parents are requested to admit their children in our school. Best coaching is being given by fully qualified teachers. Admissions will be made from 1-6-1987.

Classes will begin from 8-6-87.

-CORRESPONDENT.

ఖరీదైన మీ ఉపకరణములకు తక్కువ ఖర్చుతో రక్షణ

[illegible]



లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్

ఎమ్‌ఎఫ్ స్టార్టర్

ఫోన్: 4974

రామకృష్ణయ్య ఇంజనీరింగ్ కం.

[illegible] — నెల్లూరు 524 001

స్థాపితం : 1978 ఫోన్ : 5589

శ్రీ సర్వోదయ కాన్వెంటు ([illegible])

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ)

దారకాను :: నెల్లూరు 524 001

యల్. కె. జి. మొదలు 7వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకొనబడును.

[illegible]

నెల్లూరు పట్టభద్రుల నియోజకవర్గం

సొసైటీ ఎన్నికలు సుందరగోపం

సొసైటీ పదవీకాలపరిమితి ముగిసి గత రెండేళ్ళుగా సుందరగోపం సొసైటీ ఎన్నికలు జరగలేదు. ఈనాటి ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం విశ్వాసం వున్నవారెవరైనా, వెన్నెంచిన వేలా కొనసాగుతున్న ఈ అప్రజాస్వామ్యం పట్ల ఎంత ఆవేదన చెందినా తక్కువే. ఎంత తీవ్రమైన పదజాలం ఉపయోగించినా తక్కువే. ఎంత తీవ్రంగా ఖండించినా తక్కువే - అంతా అయోమయంగానుంది. కలెక్టరుగారిలోనూ; ఆర్డరిచ్చిన ఆర్.డి.ఓ. గారి స్వతంత్ర నిర్ణయంలోనూ ఏ విశ్వసనీయతా మిగులుకోలేదు. మంత్రిగారు నెల్లూరు సందర్శించినప్పుడు ఎన్నికలు జరపడం లేదు గ్రామాలలో మాత్రం రోజురోజుకు పుకార్లు పెరిగిపోతున్నాయి. కొన్ని చోట్ల గొడవలు, రక్తపాతం కూడా ప్రారంభమయ్యాయి. ఎన్నికలు లేకపోవడానికి వాతావరణం ఎంత వేడెక్కి వరిస్థితి కర్ఫ్యూ దాటిస్తోందో చెప్పలేము

ఈ సొసైటీల్లో ఏ సొసైటీలో ఎవరు గెలిస్తారో, జిల్లా వ్యాప్తంగా ఏ పార్టీకి లేదా ఇండిపెండెంట్ ఎన్ని సొసైటీలు దక్కుతాయో చెప్పడం ఇప్పుడు సార్వత్రికమయ్యే ఎట్టుకేలు. కాంగ్రెస్ వ్యాపకం అధ్యక్షుడు కావాలనుకునే వ్యక్తి ఇప్పుడు సొసైటీ ఎన్నికలలోనైతే ధనబలాన్నుపయోగించాలా వెట్టుండి పెట్టుకోవాలి. జిల్లాలో మహా మహులు 190 సొసైటీలకు పుండువచ్చు. ఓట్లు కొనడానికి, ఓటర్లను రవాణా చేయడానికి, ఓటర్లకు మేతకోసం, మంచి మర్యాదలు మొహరించడానికి ఎన్ని లక్షలు కావలసివస్తుందో. ఎన్ని వాహనాలు అవసరమవుతాయో ఊహించండి!

తెలుగుదేశం అధికారంలో వుంది: ఆ పదకొండే కొంత వెసులుబాటు; పరపనరపు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవాలలో బిజీగా వుంటారు. కాంగ్రెస్ ఏకంగాలేదు; అధ్యక్షుడు విషయంలోనూ విశ్వాసం వుంటుందో లేదో తెలియదు సైనా అధికారంగా మొన్న మండలి ఎన్నికలలోనే కొరకబడింది; చితికిపోయింది. మండల ఎన్నికలలో కాని, మునిసిపల్ ఎన్నికలలోగాని వ్యక్తిగత ప్రతిష్ట ఉన్నవారు, మంచి పేరున్నవారు, మంచి పాలన ఇవ్వగలిగినవారు, ప్రజాభిమానం పొందినవారు కాంగ్రెస్ వాళ్ళలో ఎవరిమధ్యనైనా ఏమైనా పోటీయా? ఏమో; మనకులోని మర్మాలు మనకెట్లా అవ్వితంగా తెలుస్తాయి? కాని ఆటువంటి రహస్య అంగీకారమొకటి ఇద్దరు కాంగ్రెస్ నాయకుల మధ్య కుదిరిందని వూరు. వెరసు ఫ్యాక్టరీలో ఒకరు మేత పుంటే ఎవరు పాలిస్తారో ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడేదాకా ఎవరికీ తమ మనోభావాలను బయటపెట్టకూడదని ఇద్దరు నాయకులు పాలుపోసుకున్నారని వినికిడి. ఈ ఇద్దరు నాయకులు ఎవరో ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడితే కాని తెలియదు.

జియపాల్ హత్య!

కావలిలో పేరెన్నికగన్న వ్యాపారవేత్త జియపాల్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యలో ఆయన భార్యకు ప్రమేయం వుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ హత్యకు సంబంధించి ఆయన భార్యను అరెస్టు చేసి విచారిస్తున్నారు. ఈ హత్యకు ఆమెకు ఏమాత్రం సంబంధం లేదని ఆమె తరపు న్యాయవాదులు వాద

చక్కెర ఫ్యాక్టరీ అధికార్ల ఇళ్లపై బందిపోట్ల దాడి!

ఐదుగురిని కొట్టారు; యాభైవేలు దోచుకున్నారు- పోలీసు అసమర్థతతో భద్రతారాహిత్యం పెరిగిపోతూంది.

పాలకు అయిదుమంది వెళ్ళారో వాళ్ళకి, తాగినవాళ్ళకీ మధ్య ఏదో పాత కక్షలున్నట్టున్నాయి. ఆ పాత కక్షలతోనే ఈ దాడి జరిగిందని అనుకుంటున్నారు. దాడి చేసినవాళ్ళు ముసుగులు ధరించి వచ్చారు. ఒక్కొక్కరి చేతిలో ఒక్కొక్క ఆయుధం ఉంది. ఒకడి చేతిలో తుపాకీ కూడా ఉంది. ఆ తుపాకీ ఎవరిదో తెలియదు. ఆ తుపాకీ ఎక్కడిదో తెలియదు. ఆ తుపాకీ ఎలా వచ్చిందో తెలియదు. ఆ తుపాకీ ఎందుకు వచ్చిందో తెలియదు. ఆ తుపాకీ ఎవరు తెచ్చారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు వాడారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు పేల్చారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు గురిపెట్టారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు ఎవరిమీద పేల్చారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు ఎవరిమీద గురిపెట్టారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు ఎవరిమీద ఎక్కుపెట్టారో తెలియదు. ఆ తుపాకీ ఎవరు ఎవరిమీద ఎక్కుపెట్టి పేల్చ

★ పెండ్లిండ్లు ★★

జరిగిన పెండ్లిండ్లు

